బుధవారం
1 ఏప్రిల్ 2026
సంపుటి: 03 సంచిక:3
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)


### కమర్షియల్ సిలిండర్ల సరఫరా పెంచుతాం : మంత్రి నాదెండ్ల



4 లో

# 14న క్వాంటం కంప్యూటర్




### దేశంలోనే అత్యుత్తమ క్వాంటం : ఎన్‌క్యూఎం డైరెక్టరు జెవిబి రెడ్డి
### రానున్న మూడేళ్లలో వెయ్యి స్టార్టప్‌లు : కామకోటి

అమరావతి : అమరావతి క్వాంటం సెంటర్లో ఏప్రిల్ 14న క్వాం టం కంప్యూటర్ (టెస్టింగ్) ఏర్పాటు చేస్తున్నారని, ఇది విద్యార్థులకు క్వాం టం టెస్టు కోసం ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. వెలగపూడి సచివాలయంలో మంగళవారం క్వాంటం వ్యాలీ, హార్డ్‌వేర్ ఎకోసిస్టమ్స్‌పై జరిగిన రౌండ్‌టేబుల్ సమావే శంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హార్డ్‌వేర్ ఉత్పత్తి, ఆల్గారిథమ్స్ రూపకల్పన వంటివి చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీ దేశానికి కొత్త దిశను చూపిస్తుందన్నారు. 2030 నాటికి

వివరాలు 2లో..

## నేడు లోక్‌సభలో 'అమరావతి' బిల్లు
### 2024 జూన్ 2 నుండి అమలులోకి



అమరావతి, న్యూఢిల్లీ : లోక్‌సభ ముందుకు నేడు (బుధవారం) అమరావతి బిల్లు రానుంది. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రూపొందించిన ఈ బిల్లును కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రక్రియకు సంబంధించిన కసరత్తును కేంద్ర ప్రభుత్వ పూర్తి చేసింది. 2024 జూన్ రెండవ తేది నుండి అమరావతికి చట్టబద్ధత అమలులోకి వచ్చేలా ఈ బిల్లును రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును సవరించి రాష్ట్ర రాజధానిగా అమరావతి పేరును చేర్చాలని, తద్వారా చట్ట బద్ధత కల్పించాలని మార్చి 28వ తేదిన రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. ఆ తీర్మానంలో ప్రతిపాదించిన వివిధ అంశాలను కూడా కేంద్ర ప్రభుత్వం తాజా బిల్లు లక్ష్యాలులో చేర్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం -2014 ప్రకారం హైదరాబాద్ పది సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగే విషయం తెలిసిందే. ఆ గడువు 2024 జూన్ ఒకటవ తేదితో ముగియడంతో రెండవ తేది నుండి అమరావతిని రాజధానిగా గుర్తించాలని తాజా బిల్లులో పేర్కొన్నారు. ఆ మేరకు పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5, సబ్‌సెక్షన్ 2లో అమరావతిని ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా పేర్కొంటూ, 2024 జూన్ రెండవ తేది నుండి అమలులోకి వచ్చేలా సవరిస్తూ ప్రతిపాదించారు.నేడు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలుపార్లమెంటులో అమరావతికి చట్టబద్ధతకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున సంబరాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే రాజధాని ప్రాంతంలో ప్రతి గ్రామంలోనూ ఉత్సవాలు నిర్వహించనున్నారు.

### దేశంలో ఇంధన పరిస్థితి
## అదుపులో ఉంది: మోదీ



వావ్ థరాద్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఇంత సంక్షోభంలోనూ ఇండియాలో పరిస్థితి అదుపులో ఉందని చెప్పారు. భారత్ సమర్థవంతంగా అమలు చేస్తున్న విదేశాంగ విధానం, ప్రజల ఐక్యతే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రి గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారంనాడు అసర్వా-అసర్వా-ఖేద్‌బ్రహ్మ రైలు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, జాతీయ సంఘీభావం అవసరమైన ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ నేతలు భయాలు, వదంతులు వ్యాప్తి చేయడంలో బిజీగా ఉన్నారని తప్పుపట్టారు. చిక్కులు మరింత పెరుగుతాయని కాంగ్రెస్ ఎదురుతెన్నులు చూస్తోందని, తమ రాజకీయ ప్రయోజనాల కోసం పరిస్థితిని వాడుకునేందుకు రాజకీయ రాబందులా ఎదురు చూస్తోందని విమర్శించారు.సోలార్ విద్యుత్ రంగంలో గుజరాత్ ముందంజలో ఉంటూ వెలుగులు విరజిమ్ముతోందని ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. పునరుత్పాదక ఇంధన అభివృద్ధిలో దేశంలోనే గుజరాత్ ముందుందని అన్నారు. 2010లో తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మల్టీ టెక్నాలజీ ప్రాజెక్టు అయిన సోలార్ పార్క్‌ను ఏర్పాటుకు చొరవ తీసుకున్నానని, అది ఈ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ మూవ్‌మెంట్‌కు ఎంతో దోహదపడిందని గుర్తు చేశారు.

# ఎన్నికల వేళ భారీ షాక్..

### టీవీకే విజయ్‌పై కేసు నమోదు



చెన్నై: ప్రముఖ నటుడు, టీవీకే అధినేత విజయ్ కు తమిళనాడు పోలీసులు షాకిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలో పర్యటించినప్పుడు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (వీజజ) నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలతో సహా, బీఎన్ఎస్ 2023లోని వివిధ సెక్షన్ల కింద విజయ్, ఆయన పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్లు చీూ 126 (2) (కార్యకలాపాలకు స్వచ్ఛందంగా ఆటంకం కలిగించడం), సెక్షన్ 189 (2), అలాగే 223 బీఎన్ఎస్ 3(ూా), 3(5) కింద పెరవల్లూరు పోలీసులు కేసులు నమోదు చేసినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి.అధికారులు ప్రచారానికి అనుమతించిన సమయానికి ముందే పార్టీ కార్యకర్తలు గుమిగూడటం ద్వారా ప్రజలకు అసౌకర్యం కలిగిందన్న ఆరోపణలు

వివరాలు 2లో..

# మీ చావు మీరు చావండి!



### మా యుద్ధ విమానాలను అడ్డుకుంటారా.. గుర్తుపెట్టుకుంటాం
### ఫ్రాన్స్, బ్రిటన్, స్పెయిన్ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మండిపాటు

వాషింగ్టన్, మార్చి 31: ఇరాన్‌పై యుద్ధానికి సహకరించని మిత్రదేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి నిప్పులు చెరిగారు. ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధంలో సహాయం చేయమంటే.. చేయరా అని తీవ్ర ఆవేదన వెళ్లగక్కారు. యుద్ధానికి వెళ్తున్న అమెరికా ఫైటర్ జెట్స్‌కు అనుమతి నిరాకరించిన ఫ్రాన్స్, బ్రిటన్, స్పెయిన్ దేశాలపై సీరియస్ అయ్యారు. క్లిష్ట పరిస్థితు ల్లో మీరు వ్యవహరించిన తీరును గుర్తుంచుకుంటామని హెచ్చరించారుహోర్మూజ్ జలసంధి మూసివేతతో ఇంధన సంక్షోభం ఎదుర్కొంటున్న మిత్రదేశాలను.. మీ చావు మీరు చావండన్నట్లుగా మాట్లాడారు. ఇరాన్‌పై యుద్ధంలో తమ కు సహకరించని మిత్రదేశాలకు చమురు ఇచ్చే ప్రసక్తే లేదని.. 'మీరే ధైర్యం కూడగట్టుకుని హోర్మూజ్ జలసంధికి వెళ్లి, మీకు కావాల్సింది తెచ్చుకోండ'ని నిష్టూరమాడారు. మాకు సహాయం

వివరాలు 2లో..

### శీతల మాత
# ఆలయంలో తొక్కిసలాట

### దుర్మరణం.. 12 మందికి తీవ్ర గాయాలు- ఆలయ సిబ్బంది నిర్లక్ష్యమేనని పలువురి ఆరోపణ -తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం
### బీహార్‌లోని నలంద జిల్లాలో ఘటన



2 లో

### చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు..
# నలుగురికి తీవ్రగాయాలు



- ఘటనపై స్పందించిన హోం మంత్రి అనిత.
- కృష్ణా జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి.
- పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశం

కృష్ణా జిల్లా,:చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగిన బాణసంచా పేలుడు ఘటనపై రాష్ట్ర హోం మంత్రి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన దురదృష్టకరమని పేర్కొంటూ, వెంటనే స్పందించిన మంత్రి జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఎస్ఐ దుర్గాం జనేయులు, కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా సహా ఇతర సిబ్బందికి తక్షణం మెరుగైన వైద్య చికిత్స అందించాలని మంత్రి ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారిని విజయవాడలోని

వివరాలు 2లో..

### రెవెన్యూ వివాదాల్లో ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దు: లోకేశ్



అమరావతి: వైకాపా నుంచి తెదేపాలోకి వచ్చేవారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి నారా లోకేశ్ పార్టీ నేతలకు సూచించారు. అక్కడి నుంచి వచ్చిన అవకాశవా దులు పార్టీలో ఉంటారనే గ్యారంటీ లేదన్నారు. కష్టసమయంలో పార్టీని అంటి పెట్టుకున్న కార్యకర్తలకే ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఏపీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో ఆయన సమావేశమయ్యారు."రెవెన్యూ వివాదాల్లో ఎమ్మెల్యేలు జోక్యం

వివరాలు 2లో..

## ఎన్నికల వేళ భారీ షాక్..

మొదటి పేజి తరువాయి

వెలువడ్డాయి. విజయ్ రోడ్‌షో నిర్వహణ కోసం ఏకంగా 30 సౌండ్ సిస్టమ్‌లను వినియోగించారని, ఈ ర్యాలీ ప్రజలకు ఇబ్బంది కలిగించడంతో పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించిందని ఆరోపణలు న్నాయి. విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కజగం' పార్టీ, 2026 అసెంబ్లీ ఎన్నికల ద్వారా తన ఎన్నికల అరంగేట్రం చేస్తోంది. విజయ్ తాను పోటీ చేస్తున్న రెండు నియోజకవర్గాలలో ఒకటైన పెరంబూరు నుండి తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

## రెవెన్యూ వివాదాల్లో ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దు: లోకేశ్

మొదటి పేజి తరువాయి

చేసుకోవద్దు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాకు పాల్పడినా, బెదిరింపులకు దిగినా, పార్టీకి నష్టం కలిగించేలా ప్రవర్తించినా.. అధినేత ఉపేక్షించరు. పెండింగ్ నామినేటెడ్ పదవుల భర్తీని త్వరగా పూర్తి చేయాలి. కష్టపడే కార్యకర్తలకు పార్టీలో కచ్చితంగా గుర్తింపు ఉండాలి" అని లోకేశ్ పార్టీ నేతలకు సూచించారు.

## చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు.. నలుగురికి తీవ్రగాయాలు

మొదటి పేజి తరువాయి

ఆస్పత్రికి తరలించి ప్రత్యేక వైద్యం అందించాలని అధికారులను సూచించారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఘటనకు సంబంధించి సమగ్ర నివేదికను సేకరించాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు.

## శీతల మాత ఆలయంలో తొక్కిసలాట

పాట్నా, మార్చి 31: బీహార్ రాష్ట్రం నలంద జిల్లాలోని శీతల మాత ఆలయంలో మంగళవారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా జరిగిన తొక్కిసలాటలో ఎనిమిది మంది భక్తులు మరణించగా మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయం వద్దకు చేరడంతో ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. పోలీసులు, స్థానికులు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయం లో ఆలయ పరిసరాల్లో భక్తుల రోదనలు మిన్నంటాయి. ఆలయం వద్ద భయానక పరిస్థితులు నెలకొన్నాయి. చనిపోయిన వారిలో అందరు మహిళలే ఉన్నారు. అలాగే ఈ ప్రమాదంలో 12 మందికిపైగా తీవ్ర గాయాలయ్యాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు. కాగా చైత్ర మాసంలో చివరి మంగళవారం కావడంతో శీతల మాత ఆలయానికి భక్తులు తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బాగా రద్దీగా ఉండడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం కష్టంగా మారింది. నిర్వహణ లోపం కారణంగానే ఈ ప్రమాదం జరిగినందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధించిన కోర్టు




ప్రజాస్వామ్యం/పాచిపెంట మార్చి31: పాచిపెంట పోలీసు వారి సమాచారం మేరకు, పాచిపెంట పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష, మరో ఇద్దరికీ 10 వేల రూపాయలు చెప్పున జరిమానా విధిస్తూ సాలురు కోర్టు వారు తీర్పు ఇచ్చినట్లు ఎస్సై లాలం అర్జున్ తెలిపారు. ఎస్సై లాలం అర్జున్ స్పందిస్తూ ఈ యొక్క మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాళ్ల జీవితం నాశనం అయింది కాకుండా వాళ్ళ కుటుంబాల్ని నష్టపరిచే వాళ్ళు అవుతారని, హెల్మెట్ లేకుండా మద్యం సేవించి వాహనాల నడిపిన కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.

## పాలిటెక్నిక్ లో పాలీసెట్ కు ఉచిత శిక్షణ

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం పాలిటెక్నిక్ కళాశాలలలో ప్రవేశానికి నిర్వహించే పాలీసెట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు 04.4.2026 వ తేదీ నుండి 22.04.2026వ తేదీ వరకు భీమునిపట్నం ప్రభుత్వ మహిళా కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపాల్ డా. మురళీ కృష్ణ ఒక ప్రకటన లో తెలియచేసారు. ఈ శిక్షణా కాలంలో పరీక్ష రాయుటకు కావలసిన కోర్స్ మెటీరియల్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని భీమునిపట్నం పరిసర ప్రాంతములలో గల పదవ తరగతి పాస్ అయిన లేదా పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ సమయము ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఉంటుందని శిక్షణకు హాజరయ్యే విద్యార్థులు 04.4.2026వ తేది నుండి కళాశాలకు రావలసి ఉంటుందని చెప్పారు. పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షకు అప్లై చేసిన లేదా చెయ్యగోరు విద్యార్థులు మాత్రమే శిక్షణకు అర్హులు. పాలీసెట్ ప్రవేశ పరీక్ష కి 04.04.2026 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# కమర్షియల్ సిలిండర్ల సరఫరా పెంచుతాం : మంత్రి నాదెండ్ల

అమరావతి : కమర్షియల్ గ్యాస్ కోటాను కేంద్రం పెంచడంతో హోటళ్లు, ఆస్పత్రులకు గ్యాస్ సిలిండర్ల సరఫరా మెరుగవుతుందని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ సమీపంలోని కానూరులో ఉన్న సివిల్ సప్లైస్ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై చర్యలు తీసుకునే క్రమంలో 146 కేసులు నమోదు చేసి, 4,285 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజికి ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా సజావుగా కొనసాగుతోందని, వదంతుల కారణంగా బుకింగ్స్ పెరగడంతో తాత్కాలికంగా బ్యాక్‌లాగ్ ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 2.70 లక్షల గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నామని చెప్పారు.

వినియోగదారులు ఆన్‌లైన్‌లో ఒటిపి ద్వారా సులభంగా బుకింగ్ చేసుకుని ఇంటి వద్దనే సిలిండర్ పొందవచ్చని సూచించారు. రాష్ట్రంలోని 4,510 పెట్రోల్ బంకుల్లో కేవలం నాలుగు చోట్ల తాత్కాలిక ఇబ్బందులు ఉన్నాయని, అవి డీలర్ల వ్యక్తిగత సమస్యల వల్లేనని పేర్కొన్నారు. రోజువారీ వినియోగానికి తగినంత పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, అదనంగా డీజిల్ సరఫరాను 8 శాతం, పెట్రోల్‌ను 2.40 శాతం పెంచినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఎటువంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, గల్ఫ్‌లో ఉద్రిక్తతల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్‌జి) సరఫరా విస్తరణకు చర్యలు చేపట్టామని, మూడు నెలల్లో లక్ష మంది వినియోగదారులను ఈ విధానంలోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పెట్రోలియం ఉత్పత్తుల సరఫరాకు సంబంధించిన ఫిర్యాదుల కోసం 1967 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చన్నారు.

# మీ చావు మీరు చావండి!

మొదటి పేజి తరువాయి

చేయనప్పుడు మీ కోసం మేం ఎందుకు రిస్క్ చేయాలని అసహనం వ్యక్తం చేశారూ, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జల సంధిని ఇరాన్ బ్లాక్ చేసిన విషయం తెలిసిందే. దీంతో కొన్ని దేశాల్లో ఇంధన సంక్షోభం తలెత్తింది. హోర్ముజ్ జల సంధిలో చమురు నౌకలను కాపాడుకునేందుకు, రవాణాకు ఆటంకం లేకుండా చూసేందుకు అమెరికా మిత్రదేశాలు తమ యుద్ధ నౌకలను పంపాలని ఇదివరకే ట్రంప్ పిలుపు నిచ్చారు. అయితే, ట్రంప్ పిలుపునకు ఆశించిన స్పందన రాలేదుయుద్ధం ఎప్పుడు ముగిస్తారో ముందు ట్రంప్ స్పష్టంగా చెప్పాలని యూరప్ దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. నాటో దేశాలకు అమెరికా ఇన్నాళ్లు కొండంత అండగా నిలిచినా, ఇప్పుడు ఇరాన్ అణు ముప్పు ను అడ్డుకోవడంలో వారు వెనకడుగు వేయడంపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా అండ లేకపోతే నాటో కేవలం ఒక 'కాగితపు పులి' అని ఆయన ఎద్దేవా చేశారు. ఇలా ఉండగా, హోర్ము జ్ జలసంధి తెరవడం తమ ప్రధాన లక్ష్యం కా దని వైట్‌హౌస్ వెల్లడించిందిహార్ముజ్ జలసంధి పూర్తిగా తెరుచుకోకపోయినా ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీని ము గించేందుకు సిద్ధంగా ఉన్న ట్లు ట్రంప్ స న్నిహిత వర్గాలకు తెలిపినట్టు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఈ స ముద్రమార్గాన్ని బలవంతంగా తెరవడానికి ప్ర యత్నించడం క్లిష్టమైనదిగా, యుద్ధాన్ని మరిం త పొడిగించే ప్రమాదం ఉందని అమెరికా అంచనా వేస్తోంది. అందుకే తక్షణ లక్ష్యంగా జలసంధికాకుండా యుద్ధాన్ని త్వరగా ముగించడంపైనే దృష్టి సారించినట్లు తెలుస్తోందియుద్ధం ఆపొద్దుఅమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు గల్ఫ్ దేశాల విజ్ఞప్తి: ఇరాన్ ఓడిపోయేవరకు యుద్ధం కొనసాగించాలని, ప్రస్తుత పాలనాయంత్రాంగం పూర్తిగా కూలిపోయే వరకు యుద్ధం ముగించవద్దని గల్ఫ్ దేశాలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు విజ్ఞప్తి చేశాయి. గత నెలరోజులుగా యుద్ధం జరుగుతున్నా ఇరాన్ పెద్దగా బలహీనపడలేదు. నాయకత్వంలో మార్పు రావాలి. సైనిక చర్యను కొనసాగించాలని సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, బహ్రెయిన్‌లు ట్రంప్‌ను కోరినట్లు అసోసియేటెడ్ ప్రెస్ ఓ కథనంలో పేర్కొంఅదే సమయంలో ఇరాన్‌పై దాడి గురించి అమెరికా ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంపై, యుద్ధం కారణంగా సంభవించే పరిణామాలను పట్టించుకోకపోవడంపై గల్ఫ్ దేశాలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేశాయి. టెహ్రాన్‌లోని మతపెద్దల పాలనను పూర్తిగా కూలదోయడానికి ఇదొక చరిత్రాత్మక అవకాశమని కొన్ని దేశాలు అభిప్రాయం వ్యక్తంచేశాయని పేర్కొంఇరాన్‌పై సైనిక చర్యను ముగించడానికి తాను సిద్ధంగా ఉన్నానని తన సన్నిహితుల వద్ద ట్రంప్ వ్యాఖ్యానించారని వాల్ స్ట్రీట్ ఒక కథనంలో పేర్కొంది. దీనికి భిన్నంగా పశ్చిమాసియాలో అమెరికా బలగాల మోహరింపు పెరుగుతుండటం గమనార్హం.

# 14న క్వాంటం కంప్యూటర్

మొదటి పేజి తరువాయి

ప్రపంచంలో ఐదు గ్లోబల్ హబ్‌లలో ఒకటిగా అమరావతి నిలుస్తుందని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల క్రితం ఐటిని, ఇప్పుడు క్వాంటంను అందిపుచ్చుకుంటు న్నామని తెలిపారు. అవేర్ ద్వారా రియల్‌టైమ్ డేటా సేకరించడంతోపాటు రియల్‌టైమ్‌లో నిర్ణయాలు జరిగేలా చేపట్టామని తెలిపారు. ఎఐ డాక్టర్, ఎఐ ట్యూటర్, ఎఐ అగ్రనామిస్ట్ వంటి సేవలు పౌరులకు అందాల్సి ఉందని తెలిపారు. అమరావతిలో నిర్మిస్తున్న రాజధాని ఎనిమిది టవర్లలో ఆవిష్కరణలు, పరిశోధనలు, స్టార్టప్‌లకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. హార్డ్‌వేర్‌ను దిగుమతి చేసుకోకుండా ఇక్కడే తయారు చేసుకునేలా ప్రణాళిక ఉంటుందని వివరించారు. దీనికి అవసరమైన టెక్నాలజీ అందించాలని నేషనల్ క్వాంటం మిషన్‌ను కోరారు. రానున్న రోజుల్లో అత్యుత్తమ క్వాంటం హబ్‌గా రాష్ట్రం నిలుస్తుందని నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టరు డాక్టర్ జెవిబి రెడ్డి తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఏర్పాటైన నేషనల్ క్వాంటం మిషన్ విజన్‌కు అనుగుణంగా రాష్ట్రంలో ఏర్పాటుకు సిఎం చొరవ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు. ఐబిఎం, టిసిఎస్ వంటి సంస్థల భాగస్వామ్యంతో క్వాంటం టెక్నాలజీకి పెద్దయెత్తున చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఇప్పటికే వేలాది మందికి శిక్షణ ఇస్తున్నామని, దీనికి జాతీయ క్వాంటం మిషన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అనేక కంపెనీలు, స్టార్టప్‌లు దీనిలో భాగస్వామ్యం అవుతున్నాయని పేర్కొన్నారు. ఎపి క్వాంటం మిషన్ అపెక్స్ కమిటీ ఛైర్మన్ మద్రాసు ఐఐటి డైరెక్టరు డాక్టర్ కామకోటి ఆన్‌లైన్లో మాటా ?లడారు. అమరావతి క్వాంటం సెంటర్ పరిధిలోకి రానున్న మూడేళ్లలో వెయ్యికిపైగా స్టార్టప్‌లు వస్తున్నాయని తెలిపారు. దీనికి అనుగుణంగా సదుపాయాలు కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. అమరావతి క్వాంటం సెంటర్ (ఎక్యూసి) డైరెక్టరు సివి శ్రీధర్ మాట్లాడుతూ.. 2030 నాటికి ప్రపంచంలో టాప్ 5 క్వాంటం హబ్‌లలో అమరావతి ఒకటిగా నిలవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికోసం ఎనిమిది టవర్లతో కూడిన భవనాలు నిర్మిస్తున్నామని, ఏప్రిల్ 14న మేథాటవర్స్, ఎస్ఆర్ఎంలోని సెంటర్లలో క్వాంటం కంప్యూటర్ టెస్టు జరుగుతుందని పేర్కొన్నారు. అక్టోబరు నాటికి ఇన్నోవేషన్ సెంటర్ కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. ఎక్యూసి ఎక్స్‌పర్ట్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ కె సత్యనారాయణరాజు మాట్లాడుతూ.. అమరావతిలో నిర్మించే ఎనిమిది టవర్లలో రెండిటిని క్వాంటం టెక్నాలజీ హార్డ్‌వేర్ ఆపరేషనల్ సిస్టమ్ కోసం నిర్మిస్తున్నారని తెలిపారు. క్యూబిట్స్ ప్రతినిధి మల్లికార్జున్ మాట్లాడుతూ.. తమ సంస్థ డీప్ టెక్నాలజీ, పొజిషనింగ్, లేజర్ అప్లికేషన్, సెమీ కండక్టర్ వంటి అంశాల్లో పనిచేస్తుందని తెలిపారు. క్వాంటం ఎఐ గ్లోబల్ ప్రతినిధి చిట్టూరి సంజరు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థినీ క్వాంటం నిపుణుడిగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో సీడాక్ ప్రతినిధి మాగేష్ యథిరాజన్, డిడాట్ ప్రతినిధి డాక్టర్ రాజకుమార్ ఉపాధ్యాయ, క్యూబిట్ ఫోర్స్ ప్రతినిధి డాక్టర్ వెంకట సుబ్రహ్మణ్యం, ఎస్ఆర్ఎం ప్రొఫెసర్ సతీష్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 43సంవత్సరాలు సర్వీసు చేయడం సామాన్యంకాదు



శ్రీకాకుళం ,: సుమారు 43 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో సుదీర్ఘ సేవలు అందించి మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.వి. రమణను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు దుశ్శాలువ కప్పి, జ్ఞాపికను అందజేసారు. సేవా కాలంలో చూపిన నిబద్ధతను ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో ఎస్.వి. రమణ దీర్ఘకాలం పాటు నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించి చేసిన సేవలను కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు



ఎస్పీలు కె.వి. రమణ, పి. శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఇమాన్యూవల్ రాజు, జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్. కృష్ణం నాయుడు, ఇతర సభ్యులు జగదంబ తదితరులు పాల్గొన్నారు.

## 'దారి' తప్పుతున్నారు.. దడ పుట్టిస్తున్నారు..



శ్రీకాకుళం : జిల్లా కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే దారుల్లో ప్రభుత్వ మహిళా కళాశాల రోడ్డు ఒకటి. నిత్యం ఎంతో మంది ఆడపిల్లలు పాఠశాలలు, కళాశాలలకు ఈ మార్గంలోనే వెళుంటారు. ఆ రోడ్డు ఈవ్‌టీజింగ్, రోడ్డు ప్రమాదాలు, హత్యాయత్నాలు, హత్యలు వంటి ఘటనలకు అడ్డాగా మారుతోంది. ఆకతాయిల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని అటువైపు వెళ్లేందుకు ప్రజలు జంకుతున్న పరిస్థితి నెలకొంది. శ్రీకాకుళం నగరంలోని అఫీషియల్ కాలనీ నుంచి అరసవల్లి మిల్లు కూడలి వరకు సుమారు కిలోమీటరు కూడా ఉండని రోడ్డులో తరచూ ఏదో ఒక ఘటన జరుగుతోంది. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ఉన్నత పాఠశాల, ఆరు బాలికల వసతిగృహాలు, రెండు బాలుర వసతిగృహాలు, రెండు ప్రైవేటు కళాశాలలు, ఓ స్కూల్, రెండు ప్రైవేటు ఐటీఐలు ఉన్నాయి. అదే మార్గానికి అనుసంధానంగా మరి కొన్ని ప్రైవేటు బడులు నడుస్తున్నాయి. చదువుకునే అమ్మాయిలను ఆకట్టుకునేందుకు రెండు పదుల వయసు కూడా దాటనివారు చెలరేగిపోతున్నారు. ఏం చేస్తున్నారంటే. ఫీట్లు చేస్తూ ద్విచక్ర వాహనాలతో దూసుకెళ్లి దడ పుట్టిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. అతి వేగంతో ముందు టైర్‌ను గాల్లోకి ఎగురవేయడంతో పాటు పెద్దగా శబ్దాలు చేస్తూ బండ్లు నడుపుతూ గలాటా సృష్టిస్తున్నారు చీకటి పడితే చాలు మద్యం, గంజాయి తాగి రోడ్డుపైనే గొడవలు, దాడులకు దిగుతున్నారు. ఈవ్‌టీజింగ్‌పై అనేక సార్లు స్థానిక కళాశాలల యాజమాన్యాలు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోతోంది. ఒకట్రెండు రోజులు కానిస్టేబుళ్లను అక్కడ ఉంచి చేతులు దులిపేసుకుంటున్నారుచర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ మహిళా కళాశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ఆ రోడ్డులో తరచూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నాం. స్థానిక యువతకు తరచూ కౌన్సెలింగ్ ఇస్తున్నాం. తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలి. పిల్లలు ఏం చేస్తున్నారో తెలుసుకోవాలి. ఏదైనా ఘటన జరిగినప్పుడు కాకుండా తప్పకుండా ఆ రోడ్డులో పోలీసుల పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటాం.

## నిఘా నీడన.. నిరంతర పర్యవేక్షణ..

**కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలల్లో సీసీ కెమెరాల ఏర్పాటు**

**గార కేజీబీవీ ప్రధాన ద్వారం వద్ద అమర్చిన రొటేటివ్ కెమెరా**



పొందూరు, గార: కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల్లో భద్రతను కూటమి ప్రభుత్వం మరింత కట్టుదిట్టం చేసింది. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఆయా చోట్ల నిఘా నేత్రాలను ఏర్పాటు చేసింది. వాటిని సమగ్రశిక్షా రాష్ట్ర, జిల్లా కార్యాలయాలకు అనుసంధానం చేసి పర్యవేక్షించేలా చర్యలు చేపట్టింది. ఒక్కోచోట తొమ్మిదేసి కెమెరాలు అమర్చారు. ప్రధాన ద్వారం వద్ద రెండు ఏర్పాటు చేశారు. అందులో ఒకటి రొటేటివ్ కెమెరా. వంట గది, భోజనశాల, డార్మెటరీ, తరగతి గదితో పాటు పాఠశాల పరిసరాల్లో మిగిలినవాటిని ఉంచారు. బడుల్లోనే రికార్డింగ్ స్టోరేజీ పాయింట్ పెట్టారు. అక్కడి నుంచి నేరుగా జిల్లాలోని సమగ్రశిక్షా అదనపు పథక సమన్వయకర్త(ఏపీసీ), బాలికా సంరక్షణాధికారి(జీసీడీవో), కేజీబీవీల్లో ప్రత్యేకాధికారిణి(ఎస్‌వో), ఆదర్శ పాఠశాలల్లో ప్రిన్సిపల్స్, రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రాజెక్టు అధికారి(ఎస్పీడీ), అదనపు ప్రాజెక్టు అధికారుల చరవాణులకు అనుసంధానం చేయడంతో పాటు కార్యాలయాల్లో కంప్యూటర్ ద్వారా పర్యవేక్షిస్తు న్నారు. ఉపయోగాలివీ..విద్యార్థినుల భద్రత పెరుగుతుంది వసతి గృహాలు, తరగతి గదుల్లో పర్యవేక్షణ, ప్రభుత్వ పథకాల అమలు తీరులో పారదర్శకత పెరుగుతుంది అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిబ్బంది, వార్డెన్లు మరింత బాధ్యతగా విధులు నిర్వర్తిస్తారు. తల్లిదండ్రులకు పాఠశాలపై నమ్మకం ఏర్పడుతుంది .పారదర్శకత పెరుగుతుంది.. కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో నిఘానేత్రాలు ఏర్పాటు చేయడం ద్వారా అన్ని విషయాల్లో పారదర్శకత పెరుగుతుంది. సీసీ కెమెరాలను జిల్లా, రాష్ట్ర కార్యాలయాలకు అనుసంధానం చేశాం. ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండటంతో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం ఉండదు.

## గ్యాస్ కోసం హోటల్స్ బంద్

ఇచ్ఛాపురం: వంటగ్యాస్ కృత్రిమకొరతను సృష్టిస్తూ, ఒడిశాకు అమ్ముకుంటున్న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం గ్యాస్ ఏజెన్సీని రద్దు చేయాలని, తమకు గ్యాస్ సరఫరా చేయాలని హోటల్ యజమానులు బంద్ పాటించారు. ఈ సమస్య పై పలుధపాలుగా అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయింది.. అందుకే అన్ని హోటల్స్ బంద్ చేశామని హోటల్స్ సంఘం ప్రకటించింది. తమకు న్యాయం జరుగకుంటే బుధవారం కూడా బంద్ పాటిస్తామని సంఘ అధ్యక్షుడు ఎం.గవరయ్య తెలిపారు. తినుబండారాలు, టీ కాఫీలు దొరకక ప్రయాణీకులు ఇబ్బంది పడ్డారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన గంటా



భీమునిపట్నం ప్రజాస్వామ్యం గొల్లల ఎండాడ ప్రాధమిక పాఠశాలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదుల్లో చిన్నారులతో మాట్లాడారు. విద్యార్థుల ఆటపాటలను మురిపెంగా చూశారు. వాటిని ప్రదర్శించిన పిల్లలను అభినందించారు. మధ్యాహ్న భోజనాన్ని చిన్నారులకు ఆయన స్వయంగా వడ్డించడమే కాకుండా తరగతి గదిలో వారితో పాటు కలిసి భోజనం చేశారు. సౌకర్యాలు, బోధన విధానం, మధ్యాహ్న భోజన నాణ్యత గురించి అడిగి తీసుకున్నారు. పాఠశాలలోకి వెళ్లడానికి ప్రధాన గేటు వద్ద నిర్మాణంలో ఉన్న కల్వర్టు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న బోరు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. అడ్మిషన్ల విషయంలో ఎండాడ పాఠశాలతో నెలకొన్న సమస్య పరిష్కారానికి జిల్లా విద్యాశాఖాధికారితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టుపల్లి సన్యాసిరావు, లొడగల అప్పారావు, సారిపల్లి శ్రీనివాస్, చెట్టుపల్లి గోపీ, మాధు వంశీ తదితరులు పాల్గొన్నారు

### భీమిలి బార్ అసోసియేషన్
## నూతన కార్యవర్గం ఎన్నిక



భీమునిపట్నం ప్రజాస్వామ్యం భీమిలి బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం జరిగాయి అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాదులు ఎన్ జనార్ధన్ మరుపిళ్ల చిన్నయ్య పాత్రుడు ఇద్దరూ పోటీ పడగా ఇద్దరికీ సమాన ఓట్లు రావడంతో ఎలక్షన్ ఆఫీసర్ సీనియర్ న్యాయవాది ఎస్ వాయునందన్ టాస్ వేసి సంవత్సరంలో మొదట ఆరు నెలలు సీనియర్ న్యాయవాది ఎం జనార్ధన్ తర్వాత ఆరు నెలలు సీనియర్ న్యాయవాది మరుపిళ్ల చిన్నయ్య పాత్రుడు పదవిలో ఉండాలని నిర్ణయించారు సెక్రెటరీగా ఎన్ రవికుమార్ ఎన్నిక కాగా జాయింట్ సెక్రెటరీగా బి అప్పలరాజు వైస్ ప్రెసిడెంట్ గా వి సురేష్ రెడ్డి ట్రెజరర్ గా జి ప్రశాంతి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా రాపేటి మాధవి పి సుజాత వి అరుణకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

### నిరుద్యోగ భృతితో చదువుకుని
## ఐ.ఆర్.ఎస్.కు ఎంపిక

**20 ఏళ్ల నాటి ఘటన గుర్తు చేసుకున్న గంటా**



మధురవాడ,ప్రజాస్వామ్యం సాయం కోసం ఎదురుచూస్తున్న లక్షల మంది జీవితాల్లో పి-4 వెలుగులు నింపుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. మధురవాడ వి కన్వెన్షన్ లో సోమవారం జరిగిన పి-4 వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. దేశం అందరికీ ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, ఒక స్థాయికి చేరుకున్న తర్వాత సమాజానికి తిరిగి ఇవ్వడాన్ని మించిన సంతృప్తి ఉండదని పేర్కొన్నారు. చోడవరం ఎమ్మెల్యేగా 2004 నుంచి 2009 వరకు ప్రతి నెల 600 మంది నిరుద్యోగులకు స్వచ్ఛందంగా రూ. వెయ్యి చొప్పున భృతి ఇచ్చానని తెలిపారు. ఈ భృతితో చదువుకున్న ఒక యువకుడు ఐ.ఆర్.ఎస్.కు ఎంపికై.. తర్వాత కాలంలో అనేకమంది యువతకు అండగా నిలవడం ఆనందం కలిగించిందన్నారు. ప్రజలకు మంచి చేయాలన్న తపన, సంకల్పమే ఎవరినైనా ముందుకు నడిపిస్తాయని పేర్కొన్నారు. పాత రోజుల్లో గ్రామాల్లో కుటుంబంలో పెద్ద ఎవరైనా దూరమైతే ఊరు ఊరంతా అండగా నిలబడేదని.. ఆధునిక యుగంలో మానవ సంబంధాలు క్షీణించాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో పి 4 కాన్సెప్ట్ ను ప్రభుత్వమే చేపట్టి ప్రజలను భాగస్వామ్యం చేయడం ముదావహమన్నారు. పి 4 లో కేవలం ఆర్థిక సాయమే చేయాలనే భావన సరి కాదని, మౌలిక సౌకర్యాల కల్పన.. నైపుణ్యాభివృద్ధి.. మానవ వనరుల వినియోగం వంటివి దీని కిందకే వస్తాయని వెల్లడించారు

## విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



ప్రజాస్వామ్యం - జామి, (విజయనగరం):

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్ఫూర్తిదాయకంగా వ్యవహరించారు. విద్యార్థులతో కలిసి నేలపైనే కూర్చొని భోజనం చేయడం ద్వారా తన నిరాడంబరతను చాటుకున్నారు. వారితో





మమేకమై ఉత్సాహాన్ని నింపారు. జామి మండలం లొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ఎంతో ఆప్యాయంగా మమేకమై, వారి చదువుల పురోగతి గురించి ఆరా తీశారు. ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. కష్టపడే వారికి విజయం తప్పక సిద్ధిస్తుందని అన్నారు. బాగా చదువుకోవడం ద్వారానే జీవితంలో గొప్ప అభివృద్ధిని సాధించగలరని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన మంత్రి, స్వయంగా విద్యార్థులకు వడ్డన చేశారు. తన హోదాను



పక్కనపెట్టి, సామాన్యుడిలా విద్యార్థులతో కలిసి నేలపైనే కూర్చుని భోజనం చేయడం అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకుంది. భోజనం తర్వాత కాసేపు విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఒక మంత్రి హోదాలో ఉండి కూడా విద్యార్థులతో ఇంత నిరాడంబరంగా గడపడం అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచింది.

### విద్యార్థుల ప్రతిభ క్వాంటం కంప్యూటింగ్
## అడ్వాన్స్డ్ అల్గారిథమ్స్ కోర్సుకు నలుగురు సభ్యులు ఎంపిక

విజయనగరం: (ప్రజాస్వామ్యం)

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలకు చెందిన చెందిన క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నుంచి నలుగురు సభ్యులు, వైజర్ మరియు క్యూబైటెక్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక క్వాంటం అల్గారిథమ్స్ కోర్సుకు ఎంపికయ్యారఎంపికైన వారిలో మొదటి సంవత్సరం విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీలత, గణితశాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. శ్రీ చందన; సి.ఎస్.ఇ చివరి సంవత్సరం విద్యార్థిని ఎం. త్రివేణి; మరియు చివరి సంవత్సరం సి.ఎస్.ఇ విద్యార్థి సి. పూర్ణచంద్ర శేఖర్ ఉన్నారుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చొరవతో వైజర్ మరియు క్యూబైటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్వాంటం ఫండమెంటల్స్ కోర్సును ఈ నలుగురు అభ్యర్థులు విజయవంతంగా పూర్తి చేశారు. ముఖ్యంగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా శిక్షణ పొందిన సుమారు 67,000 మంది విద్యార్థులు మరియు అధ్యాపకులలో, ఈ ఉన్నత స్థాయి కోర్సు కు కోసం కేవలం 3,000 మందిని మాత్రమే ఎంపిక చేయబడ్డారు ఎంపికైన సభ్యులు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల పట్ల తమ నిబద్ధతను ప్రదర్శిస్తూ, సీతంలోని క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నిర్వహించిన వివిధ క్వాంటం కంప్యూటింగ్ శిక్షణా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ విజయం పట్ల కళాశాల డైరెక్టర్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, క్వాంటం కంప్యూటింగ్



భవిష్యత్తుకు ప్రతీక అని, మరియు ఈ అత్యాధునిక రంగంలో ముందంజలో ఉండటానికి తమ సంస్థ చురుకైన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారుఈ విజయం, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను స్వీకరించడంలో సంస్థ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని మరియు క్వాంటం కంప్యూటింగ్ రంగాన్ని అన్వేషించడానికి మరింత మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి నొక్కివక్కాణించారుక్వాంటం అల్గారిథమ్స్ కోర్సుకు ఎంపిక కావడం అనేది సీతంలో ఉన్నత పరిశోధనా కార్యక్రమాలకు ఒక ఆశాజనకమైన ఆరంభం అని రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ డాక్టర్ వి.జి. ప్రసూన వ్యాఖ్యానించారు. క్వాంటం సాంకేతికతలపై అవగాహన కొత్త మరియు ఉత్తేజకరమైన కెరీర్ అవకాశాలను తెస్తుందని పేర్కొంటూ, విద్యార్థుల విజయం పట్ల కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి వేణుమాధవరావు సంతోషం వ్యక్తం చేశారు.

## భీమిలి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో.. సర్పంచ్ లకు ఘనంగా ఆత్మీయ సత్కారం ..

ప్రజాస్వామ్యం భీమునిపట్నం సర్పంచ్ పదవిలో లేకున్నా, ప్రజా సేవలో ముందుకు సాగాలని.., సర్పంచ్ పదవీకాలం పూర్తయినా ఆ హోదాను మాత్రం విడిచిపెట్టకుండా ప్రజలకు చేరువగా ఉండాలని భీమిలి వైసీపీ సమన్వయకర్త, ఉమ్మడి విజయనగరం జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనువాసరావు ( చిన్నశ్రీను) సిరమ్మ పిలుపునిచ్చారు. భీమిలి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆనందపురంలో ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకోనున్న ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాల గ్రామ సర్పంచ్ లకు ఆత్మీయ సత్కారం ఘనంగా జరిగింది. చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి భీమిలి వైసీపీ సమన్వయకర్త, ఉమ్మడి విజయనగరం జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనువాసరావు ( చిన్నశ్రీను) ముఖ్య అతిథిగా విచ్చేసి సర్పంచ్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నశ్రీను మాట్లాడుతూ.., వైసీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనలు మేరకు ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్ ల సేవలను గుర్తిస్తూ వారిని సత్కరించుకోవడం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కోర్టు వివాదాలను క్లియర్ చేసి, సకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారని గుర్తు చేశారు. అయితే కరోనా మహమ్మారితో లాక్ డౌన్ వల్ల రెండేళ్లు ఎన్నికలు వాయిదా పడడంతో ఐదేళ్ల పదవీ కాలంలో మూడేళ్లు వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్ లు మంచి సుపరిపాలన అందించారని అభినందించారు. ఐతే గడచిన రెండేళ్లుగా కూటమి ప్రభుత్వ సహాయ నిరాకరణ వల్ల సర్పంచ్ లు అనేక ఒడుదుడుకులు ఎదుర్కొన్నారని చిన్నశ్రీను ప్రస్తావించారు. దీంతో గ్రామాల్లో అనేక సమస్యలు తాండవించిన ఘటనలు చూసామన్నారు. అది కూటమి ప్రభుత్వం తీరుకు అద్దం పడుతుందన్నారు. ఇక విశాఖ జీవిఎంసీకి భీమిలి నుంచి నలుగురు కార్పొరేటర్లును గెలుచుకున్నా, వారిలో ఇద్దరు పార్టీని వీడి వెళ్ళినా, వైసీపీ కార్పొరేటర్లుగా రామానాయుడు, కొండబాబు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా జగన్మోహన్ రెడ్డిపై విశ్వాసంను కనబరుస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలిచారని అభినందించారు. 90 వేల మెజారిటీతో వైసీపీ దెబ్బతిన్నా, పార్టీ కష్టకాలంలో కూడా వారిరువురు పార్టీను నమ్ముకుని నిలబడడం అభినందనీయమన్నారు. అధికారం కోల్పోయినా, నైరాశ్యంలోకి పోకుండా, ప్రజల మధ్యన ఉంటూ అనేక మంది వైసీపీ ప్రజాప్రతినిధులు సేవలు అందించారని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తిని వైసీపీలోని ప్రతీ కార్యకర్త, నాయకుడు కొనసాగిస్తే రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డిను తిరిగి సీఎంగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు సహకరించకపోయినా రెండేళ్లుగా వైసీపీ స్థానిక ప్రజాప్రతినిధులుగా తామంతా ప్రజల పక్షాన నిలబడ్డామన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామ



పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా, పక్షపాత ధోరణి చూపించదని దుయ్యబట్టారు. అధికారులు, అధికార పార్టీ నేతలు మీకు సహకరించకపోయినా, గ్రామాల్లోకి వచ్చే అధికారులకు గ్రామ సర్పంచ్ లే వారికి ఆతిధ్యం ఇస్తారని గుర్తు చేశారు. రాష్ట్రపతి కి చెక్ పవర్ ఉంటుంది, అటువంటి చెక్ పవర్ ఈ దేశంలో ఒక్క గ్రామ సర్పంచ్ కే ఉంటుందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కూడా ఈ కూటమి ఈ ప్రభుత్వం హరించిందని విమర్శించారు. ఐతే ఈ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలుఇప్పట్లో పెట్టే యోచనలో లేదని, మళ్ళీ ఎన్నికలు జరిగే వరకు సర్పంచ్ పదవుల్లో ఉన్నామన్న భావనతోనే సేవలు అందించాలని పిలుపునిచ్చారు. అదే హోదాను కొనసాగిస్తూ నిరంతరం ప్రజలు మధ్యన ఉండాలని చిన్నశ్రీను పిలుపునిచ్చారు. రేపటి రోజున గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలన ఎలా ఉంటుందో మనకి తెలిసిందేనని, గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా రాబోయే రోజుల్లో పట్టించుకునే నాధుడే ఉండడని ఎద్దేవా చేశారు. అందుకే సర్పంచ్ లుగా ఐదేళ్లు పూర్తి చేసుకున్నాక కూడా మళ్ళీ ప్రజా క్షేత్రంలోకి వెళ్ళి ప్రజా సేవకు అంకితం కావాలని చిన్నశ్రీను పిలుపునిచ్చారఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ, వైసీపీ పాలనలో జగనన్న ముఖ్యమంత్రిగా సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యానికి పెద్ద పీట వేస్తూ, సర్పంచ్ లకు గౌరవం తీసుకు వచ్చారని గుర్తు చేశారు. అందుకే సర్పంచ్ లుగా ఐదేళ్లు పదవీ కాలం ముగించనున్న వారంతా గ్రామాల్లో అదే ప్రాబల్యంను కొనసాగించాలని కోరారు. అందరం కలిసికట్టుగా శ్రమించి జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందామని అన్నారు. అందరికీ అనునిత్యం అందుబాటులో ఉండే చిన్న శ్రీనును ఎమ్మెల్యేగా గెలిపించుకుని, మంత్రిగా మన మధ్యన నిలబెట్టుకుందామని సిరమ్మ ఆకాంక్షించారఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు తైనాలవిజయ్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ ప్రతినిధులు, జీవీఎంసీ వార్డ్ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా విభాగం అధ్యక్షులు, ముఖ్య నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పలువురు నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు మరియు సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### ఏప్రిల్ 1న శ్రీ క్షేత్రంలో
## మహాలక్ష్మి జయంతి



ప్రజాస్వామ్యం ,విజయనగరం

ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏప్రిల్ ఒకటో తేదీన మహాలక్ష్మి జయంతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు పేర్కొన్నారు .దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్సవ ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 1వ తేదీ ఉదయం గం. 8.00 ఆదిలక్ష్మీ అమ్మవారికి పంచామృతాభిషేకము,ఉదయం గం. 9.00 శ్రీసూక్త సహిత లక్ష్మీ హవనము,సాయంత్రం గం. 5.00 నుండి 5.30 వరకు లక్ష్మీమండల ప్రదక్షిణ,సాయంత్రం గం. 5.30 నుండి 6.00 వరకు ఐశ్వర్య శ్రీనివాస మహామంత్రం,సాయంత్రం గం. 6.00 లకు - సామూహిక కుంకుమార్చన ఉంటుందని భక్తులందరూ పాల్గొని మహాలక్ష్మి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు

### ఐసిడిఎస్ కార్యాలయం
## వద్ద అంగన్వాడీలు ఆందోళన



భీమునిపట్నం ప్రజాస్వామ్యం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భీమిలి ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్వాడీలుధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి సి ఐ టి యు భీమిలి జోన్ అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ, అంగన్వాడీలకువేతనాలు పెంచాలని ఇప్పటికే వివిధ రూపాల్లో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు పోరాటాలు నిర్వహించారని, ఇప్పటికైనా స్పందించి వారి వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారుఎ పి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి ఐ టి యు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట లక్ష్మి మాట్లాడుతూ,ప్రభుత్వం గ్రాడ్యుటీ జి ఓ ఇచ్చినప్పటికీ, మార్గ దర్శకాలురూపొందించని కారణంగా ఉద్యోగ విరమణ పొందిన వారికి నేటికీ గ్రాడ్యు టీ అమలు కాలేదన్నారు. మట్టి ఖర్చుల కు సంబంధించిన జి ఓ ఇప్పటికీ అమలు కాలేదన్నారు. సగం మంది మినీ వర్కర్లను, మెయిన్ వర్కర్లుగా మార్చాలన్న డిమాండ్ ఇంకనూ ఆచరణ లోకి రాలేదన్నారు. హెల్పర్స్ కు సంబంధించిన జి ఓ లో సవరణలు చేయాలని కోరారమే నెలలో ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందునతమకు సెలవులు ఇవ్వాలని కోరారు. మార్చి 2 న ధర్నా చేస్తేరెండ్రోజుల వేతనాన్ని నిలుపుదల చేయడం సరైంది కాదన్నారు.నిలుపుదల చేసిన ఒక రోజు వేతనాన్ని అంగన్వాడీల బ్యాంక్ ఖాతాల్లోకి తిరిగి జమ చే యాలన్నారుమార్చి 3 న హోలీ పండుగ సందర్భంగా సెలవుగా ప్రకటించాలని, తద్వారా నిలుపుదల చేసిన ఒక రోజు వేతనాన్ని తిరిగి తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలన్నారఎ పి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి ఐ టి యు) భీమిలి ప్రాజెక్ట్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు కె పద్మా వతిప్రధాన కార్యదర్శి ఎం శ్రీదేవిసెక్టార్ లీడర్లు కె లక్ష్మి, ఎస్ వి లక్ష్మి, ఎస్ వి శ్రీదేవి, శాంత కుమారి అంగన్వాడి వర్కర్లు సహాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి శ్రీదేవి కి యూనియన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.

# షెడ్యూల్డ్ కులాలు--తెగలపై అత్యాచారాల నివారణ చట్టం అమలుపై సమీక్ష

**ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయడమే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ప్రధాన లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి**




ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 31: ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎక్కడైనా అన్యాయం జరిగినప్పుడు వారికి అండగా నిలవడమే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర రెడ్డి స్పష్టం చేశారు. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలపై జరిగే నేరాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖల సమన్వయంతో చట్టం అమలు సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ అమలుపై సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ?బాధితులు ఫిర్యాదు చేసిన కేసులలో పురోగతిని, విచారణ తీరును మరియు నిందితులకు శిక్ష పడేలా తీసుకుంటున్న చర్యలను కమిటీ సమీక్షిస్తుందన్నారు. "షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నివారణ) చట్టం, 1989 మరియు నియమావళి, 1995" అమలు, గత సమావేశంలో జరిగిన నాలుగవ త్రైమాసిక సమావేశంలో చర్చించిన అంశాల స్థితిపై సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారుముందుగా రెవిన్యూ అంశాలు జియమ్మ వలస మండలం బెలగాం గ్రామంలో స్మశానవాటిక స్థలం, అలాగే తురక నాయుడు వలస గ్రామంలో కుల ధ్రువీకరణ పత్రం మంజూరుపై ఆరాతిసారు. కలెక్టర్ మాట్లాడుతూ స్మశానవాటికలు అవసరాలను గుర్తించి వాటి మంజూరుకు చేర్యలు చేపట్టాలని, స్మశానవాటికలకోసం నివేదికలు సిద్ధం చేసి రానున్న సమావేశంలో అందజేయాలనీ ఆదేశించారుసమావేశంలో కేసుల పరిశీలన, ఖీ×=లు నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు అందాల్సిన పరిహారాలు, పునరావాస చర్యలు, వేగవంతమైన న్యాయ ప్రక్రియ తదితర అంశాలను అధికారులతో సమగ్రంగా వివరాలు తీసుకున్నారు. కేసులు పెండింగ్‌లో ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధితులకు చట్టప్రకారం లభించే అన్ని సహాయక చర్యలు సమయానికి అందించాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖ, సామాజిక సంక్షేమ, ఆదివాసి సంక్షేమ విభాగాలు పరస్పరం సమన్వయంతో పని చేయాలని, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను పెంచాలని సూచించారు. చట్ట ఉల్లంఘన కలిగించే ఏ చర్యనైనా కఠినంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.పార్వతీపురం శాసన సభ్యులు బొనేల విజయచంద్ర మాట్లాడుతూ పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామంలో ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్ వచ్చిన సందర్భంగా ఆ గ్రామానికి చెందిన దళిత రైతులు సుక్క శ్రీదేవి అనే వ్యక్తిపై ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు లేవు. ఆమె స్వాధీనంలో ఉన్న భూములు గతంలో ప్రభుత్వం పేద రైతులకు ఇచ్చిన భూములు కాబట్టి అవి స్వాధీనం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పి మాధవ రెడ్డి, ఎఎస్పి మనీషా రెడ్డి పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు ఆర్ వైశాలి, పవర్ స్వప్నల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం. శ్యామల, కమిటీ సభ్యులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



ప్రజాస్వామ్యం/పాచిపెంట మార్చి31: అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని వారి న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని గౌరవనీయులు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బి అనంతలక్ష్మి గారికి యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి కే పార్వతీదేవి అధ్యక్షులు ఎన్ దాలమ్మ ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యదర్శి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కే పార్వతీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రాజకీయ వేధింపులు లేకుండా చూడాలని ప్రభుత్వ సేవలు అంకితభావంతో పనిచేసిన అంగ న్వాడి ఉద్యోగులను గుర్తించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గత 42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించి ఇచ్చిన హామీలు జీవోలు రూపంలో అమలు చేసి ఆదుకోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల మాది రిగా వేసవి సందర్భంగా వంటిపూట బదులు నిర్వహించేందుకు పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. అత్యంత ప్రమాద కరంగా మారిన పిఎస్ యాప్ లో ఇబ్బందులు తొలగించాలని అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు నల్లి పైడిరాజు ,కే రమాదేవి , ఎం సుగుణమ్మ , ఎన్ బంగారమ్మ, సాయి, పూజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐసిడిస్ ప్రాజెక్ట్ అధికారి బి అనంతలక్ష్మి గారు మాట్లాడుతూ సమస్యలతో కూడిన వెనుక పత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. పాచిపెంట మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి అనంతలక్ష్మి గారికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడి వర్కర్స్ అండర్ పర్స్ యూనియన్ నాయకులు.

### జూన్ నెలాఖరులోగా

## ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి

**జిల్లా కలెక్టర్ - ఎస్ రాం సుందర్ రెడ్డి ఆదేశం**



ప్రజాస్వామ్యం విజయనగరం:

జిల్లాలో మంజూరైన గృహ నిర్మాణాలన్నింటినీ ఈ ఏడాది జూన్ మాసం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి గృహ నిర్మాణ ప్రగతిపై హౌసింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మరియు ఎంపీడీవోలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా చేరుకోవాలని స్పష్టం చేశారు. ?జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం జిల్లాలోని వివిధ లేఅవుట్లలో 16,316 ఇళ్లు, సొంత స్థలాల్లో వ్యక్తిగతంగా మంజూరైన మరో 3,161 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. నిర్మాణాల రోజువారీ ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని, దీనిపై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా టిడ్కో ఇళ్ల పూర్తిపై మున్సిపాలిటీల వారీగా ఆరా తీసిన కలెక్టర్, మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారునిర్మాణ దశల్లో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు మండలాల వారీగా డీఈలు, ఏఈలు లబ్ధిదారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీమోహన్, వివిధ మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వేగంగా పనిచేయడానికి పక్కా ప్రణాళిక, ప్రాధాన్యతల గుర్తింపు అత్యవసరం

**ప్రభుత్వ భూముల పరిరక్షణపై**

**స్పష్టత, వాఖీూ రికార్డులే అత్యంత కీలకం**

**సమీక్షలో రెవెన్యూ అధికారులకు కీలక ఆదేశాలు**

**జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి**




ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 31: వేగంగా పనిచేయడానికి పక్కా ప్రణాళిక, ప్రాధాన్యతల గుర్తింపు అత్యవసరం అని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత పనుల పట్ల కొందరు రెవెన్యూ అధికారుల ఉదాసీనతపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధికారులకు బాధ్యతపై అవగాహన ఉండాలని, ప్రతి చిన్న పనికి ఉన్నతాధి కారుల నుండి పర్యవేక్షణ అవసరమని భావించడం సరికాదని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి హితవు పలికారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరెవెన్యూ యంత్రాంగం మరింత సమర్థవంతంగా, వేగంగా పనిచేయడానికి పక్కా ప్రణాళిక మరియు ప్రాధాన్యతల గుర్తింపు అత్యవసరమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో విఆర్‌ఓల పనితీరును మెరుగుపరిచేందుకు అధికారులే స్వయంగా రంగంలోకి దిగి పర్యవేక్షించాలని ఆదేశించారు. తాజాగా నిర్వహించిన కార్యాలయ సమీక్షా సమావేశంలో అధికారులకు పలు కీలక మార్గదర్శకాలను జారీ చేశారు.ప్రతి విఆర్‌ఓకు సోమవారం నుంచి శనివారం వరకు స్పష్టమైన షెడ్యూల్ ఉండాలి. ఏ రోజు ఏ ఫైల్ నంబర్‌పై ఎంక్వయిరీ చేయాలి, ఏ మ్యూటేషన్ కేసులు పరిష్కరించాలి అనే అంశాలపై స్పష్టమైన 'వర్క్ ఆర్డర్' ఇవ్వాలని సూచించారు. ఒక విఆర్‌ఓపై పని ఒత్తిడి ఎక్కువగా ఉంటే, ఖాళీగా ఉన్న మరో విఆర్‌ఓకు ఆ బాధ్యతలు అప్పగించాలి. పని పూర్తి కావడమే ముఖ్యం తప్ప, వ్యక్తులపై ఆధారపడకూడదని పేర్కొన్నారు. పేపర్ సిస్టమ్‌ను క్రమంగా తగ్గిస్తూ, గూగుల్ ఫామ్స్ ద్వారా నివేదికలు సేకరించాలని ఆదేశించారు. ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు లేదా మొబైల్ ఫోన్ల ద్వారా అప్పటికప్పుడే సమాచారాన్ని నమోదు చేయడం వల్ల డేటా ఎంట్రీ భారం తగ్గుతుందని వివరించారు. తహశీల్దార్ స్థాయి పోస్టులో ఉన్నప్పుడు ఆ బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించాలని స్పష్టం చేశారుసోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను నేరుగా గూగుల్ ఫామ్స్‌లోనే నమోదు చేయాలని, దీనివల్ల ఏటీజీ నివేదికలు ఆన్లైన్‌లోనే రెడీమేడ్‌గా తయారవుతాయని తెలిపారు. సర్వేయర్లను కూడా ఇందులో భాగస్వామ్యం చేసి, టెక్నాలజీని అలవాటు చేయాలని సూచించారు.?అధికారులు తమ పరిధిలోని పనులపై పూర్తి నియంత్రణ సాధించినప్పుడే, సాధారణ పనులతో పాటు నాన్-స్టాట్యూటరీ పనులు కూడా నిర్ణీత సమయంలో పూర్తవుతాయన్నారు. పూర్తి స్థాయిలో ఈ ఆఫీస్ (ఈ ఫైల్), నిర్వహించాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. యస్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు ఆర్ వైశాలి, పవర్ స్వప్నల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ దిలీప్ చక్రవర్తి, జిల్లాలో వివిధ మండలాల తహసీల్దార్లు, మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ఏడు కొండలు

## మృతిపై దర్యాప్తు చేస్తున్నాం

**---- దర్యాప్తులో భాగంగా ఎవరి వల్ల నిర్లక్ష్యం జరిగిందో తెలుసుకొని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.**

**ఎస్. ఐ - కే .కిరణ్ కుమార్ నాయుడు**




ప్రజాస్వామ్యం / గజపతినగరం: మండలంలోని తుమ్మకాపల్లి గ్రామానికి చెందిన ఆకుల ఏడుకొండలు(17)( తండ్రి గౌరునాయుడు) అనే యువకుడు గజపతినగరం జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం విద్యుత్ ఘాతానికి గురై మరణించాడు. తుమ్మకపల్లి గ్రామానికి చెందిన ఏడుకొండలు ఏ సిద్దు తన తోబుట్టువు పెళ్లి కార్డులు పంచడానికి తేదీ 30.03.2026 న సాయంత్రం సుమారు 6:45 గంటల సమయంలో గజపతినగరంలోని బైరిపురం ఆటో స్టాండ్ జంక్షన్ దగ్గర ఉన్న నేషనల్ హైవే ను దాటబోయాడు. ఆ సమయంలో జాతీయ రహదారి మధ్యలో ఉన్న డివైడర్ ను దాటుతుండగా డివైడర్ పైన ఉన్నటువంటి ఫ్లడ్ లైట్ స్తంభం యొక్క వైరు క్యాప్ వెయ్యకపోవడం వలన కరెంటు తీగలు బయటకు వచ్చి ఉండడంతో విద్యుత్ ఘాతానికి గురై ఏడుకొండలు మరణించాడు. ఆ సమయంలో చుట్టుప్రక్కల ఉన్నవారు ఏడుకొండలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. అప్పటికే ఏడుకొండలు మరణించాడని వైద్యులు ధృవీకరించారు. కొడుకు మరణ వార్త తెలుసుకున్న తండ్రి ఆకుల గౌరు నాయుడు బాధాతప్త హృదయంతో గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నాడతన కొడుకు మృతికి జాతీయ రహదారి అథారిటీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమే కారణమని మృతుడి తండ్రి గౌరు నాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు మృతుడి తండ్రి గౌరునాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్. ఐ కే .కిరణ్ కుమార్ నాయుడు విలేకరులకు తెలియజేశారు. దర్యాప్తు ఆధారంగా ఎవరి వల్ల నిర్లక్ష్యం జరిగిందో తెలుసుకొని , వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్.ఐ కే .కిరణ్ కుమార్ నాయుడు తెలియజేశారు.

# బాలల రక్షణ అందరి బాధ్యత

**పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన**



ప్రజాస్వామ్యంపార్వతీపురం, మార్చి 31: మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ టి. కనకదుర్గ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాలలో పోక్సో చట్టం, బాలల హక్కులపై భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చట్టంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు.?ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ, 18 ఏళ్లలోపు బాలలపై జరిగే లైంగిక, మానసిక వేధింపుల నుండి రక్షణ కల్పించడమే పోక్సో చట్టం-2012 ముఖ్య ఉద్దేశమని తెలిపారు. చట్టంలోని కీలక సెక్షన్ల గురించి వివరిస్తూ.. బాలలపై లైంగిక దాడికి పాల్పడితే (సెక్షన్ 3 ఉ 4) కనీసం 10 ఏళ్ల నుండి జీవిత ఖైదు వరకు శిక్ష పడుతుందని, తీవ్రమైన పరిస్థితుల్లో మరణశిక్ష కూడా విధించవచ్చని (సెక్షన్ 5 ఉ 6) హెచ్చరించారు. వేధింపులకు పాల్పడే వారికి నేర తీవ్రతను బట్టి 3 నుండి 7 ఏళ్ల వరకు జైలు శిక్ష మరియు జరిమానా ఉంటుందని స్పష్టం చేశారు.లీగల్ ఆఫీసర్ పారిసర్ల శ్రీధర్ మాట్లాడుతూ, బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం బాల్య వివాహం చేసుకునే వరుడికి రెండేళ్ల జైలు శిక్ష మరియు ఒక లక్ష రూపాయల జరిమానా విధిస్తారని తెలిపారు. వేధింపులు ఎదురైనప్పుడు లేదా ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) కి సమాచారం అందించాలని సూచించారు.వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ మాట్లాడుతూ మహిళలు, బాలికలు గృహ హింస లేదా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు సహాయం కోసం 181 (మహిళా హెల్ప్‌లైన్) కు కాల్ చేయాలని కోరారు. వివో ఐ.సి.ఎస్. ప్రసాద్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వద్దు - జీవితమే ముద్దు అనే నినాదంతో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ టి. పైడిపినాయుడు, రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు




ప్రజాస్వామ్యం భీమిలిలో వేంచేసియున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఏప్రిల్ ఒకటవ తేదీ బుధవారం అయ్యప్ప స్వామి వారి జయంతి మహోత్సవము ఘనంగా నిర్వహిస్తామని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి ట్రస్ట్ అధ్యక్షుడు సుసరాపు మాధవశాస్త్రి తెలిపారు. బుధవారం ఉదయం ఐదు గంటల నుంచి స్వామి వారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి దర్శనం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే శరవేగంగా పునర్నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయానికి భక్తులు వస్తు రూపేణా, ధన రూపేణా విరాళం ఇవ్వదలచుకున్న దాతలు 9704307226, 9949363949 నంబర్ల ద్వారా తమను సంప్రదించవచ్చని ఆయన తెలియజేశారు.

## కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం సేవా పురస్కారం



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం సేవా పురస్కారం అందజేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్టత్మకముగా చేపట్టిన పి-4 స్వర్ణాంధ్ర 2047, కార్యక్రమం లో భాగంగా విశాఖ జిల్లా, భీమిలి నియోజక వర్గంలో కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలైన గుర్తించి పేద మహిళల అభ్యున్నతకి, ఉచిత కుట్టు శిక్షణలో 980 మంది, ఉచిత కంప్యూటర్ శిక్షణలో 650 మంది, మరియు అనేక ఇతర సామాజిక సేవా కార్యక్రమాలును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, జిల్లా వ్యాప్తంగా మొదటి సేవా పురస్కారం కలిగొట్ల స్నిగ్ధశ్రీ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ కు జిల్లా కలెక్టర్ హరింద్ర ప్రసాద్, ఇంచార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్గార్గ్, ఆర్ డి ఓ సంగీత్ మాధుర్ ల చేతుల మీదుగా పురస్కారం అందజేశారు. ఈ సందర్భముగా పలువురు అధికారులు, అనధికారులు, రాజకీయ ప్రముఖులు, కలిగొట్ల శ్రీరామ్ కు అభినందనలు తెలియజేశారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SETPRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP)
Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022